ఎస్వీసీ, మైత్రి, మ్యాంగో మీడియా సంస్థల్లో తనిఖీలు

ఈరోజు మరికొన్ని డాక్యుమెంట్లను పర్శీలించడం కోసం ఎస్వీసీ ఆఫీస్‌కు దిల్ రాజును తీసుకెళ్లే అవకాశం




తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

The largest telugu daily news paper




ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అధికారి కాళ్లు పట్టుకున్న మహిళ


హైదారాబాద్ 22-01-2025 బుధవారం సంపుటి 1. సంచిక 170

Www.dailyreport Telugu.com

Hyderabad ,Vijayawada, Tirupati, Anantapur, Karimnagar, Suryapet, Sangareddy, Medak ,Siddipet ,Eluru, Kurnool , Warangal


## ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో కొలువైన అందమైన పూలతోట అమృత్ ఉద్యాన్ ఫిబ్రవరి 2 నుంచి సందర్శకులకు స్వాగతం పలకనుంది

దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో కొలువైన అందమైన పూలతోట అమృత్ ఉద్యాన్ ఫిబ్రవరి 2 నుంచి సందర్శకులకు స్వాగతం పలకనుంది. ఈ మేరకు రాష్ట్రపతిభవన్ నుంచి ఓ ప్రకటన వెలువడింది. అమృత్ ఉద్యాన్ ను సందర్శించేందుకు ఫిబ్రవరి 2 నుంచి మార్చి 30వ తేదీ వరకు అనుమతిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వారంలో ఆరు రోజుల పాటు సందర్శించవచ్చని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య సందర్శకులు రావొచ్చని వివరించారు.

రాష్ట్రపతి భవన్ లో అందమైన పూల చెట్లతో కూడిన అమృత్ ఉద్యాన్
ఫిబ్రవరి 2 నుంచి మార్చి 30 వరకు సందర్శకులకు అనుమతి
ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సందర్శన

రాష్ట్రపతి భవన్ లో 15 ఎకరాల్లో ఈ సుందరమైన పూదోట ఉంటుంది. ఇందులో కోలియస్, సెలోషియా, ట్యూబరోస్ తదితర అనే రకాల పూల మొక్కలు, అరుదైన మొక్కలను ఉంటాయి. వీటిలో శీతాకాలంలో పుష్పించే కొన్ని మొక్కలతో ప్రస్తుతం అమృత్ ఉద్యాన్ కనులవిందు చేస్తోంది. కాగా, ఈ గార్డెన్ ను సందర్శించే ప్రజల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ నుంచి గేట్ నెం.35 వరకు ప్రతి 30 నిమిషాలకు బస్సు సర్వీసులు నడుస్తాయి. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ షటిల్ బస్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి.కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 5వ తేదీ నాడు అమృత్ ఉద్యాన్ మూసి ఉంచుతారు. ఆ రోజున సందర్శకులను అనుమతించరు. ఫిబ్రవరి 20, 21న రాష్ట్రపతి భవన్ లో సందర్శకుల సమావేశం కారణంగా ఉద్యానవనం మూసి ఉంచుతారు. మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా కూడా ఈ గార్డెన్ ను సందర్శించేందుకు అనుమతించరు.



## ఏపీలో అన్ని జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించింది బిజెపి

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :

- జిల్లా పార్టీ అధ్యక్ష పదవులకు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించామన్న బీజేపీ
- నూతన అధ్యక్షులకు అభినందనలు తెలిపిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

జిల్లాల వారీగా అధ్యక్షులు:
పార్వతీపురం మన్యం జిల్లా – ద్వారపురెడ్డి శ్రీనివాసరావు
అల్లూరి సీతారామరాజు జిల్లా (అరకు) – మఠం శాంతకుమారి
శ్రీకాకుళం జిల్లా – సిరిపురం తేజేశ్వరరావు
విజయనగరం జిల్లా – ఉప్పలపాటి రాజేశ్ వర్మ
విశాఖపట్నం జిల్లా – మంతెన పరుశురాంరాజు
అనకాపల్లి జిల్లా – ద్వారపురెడ్డి పరమేశ్వరరావు
కాకినాడ జిల్లా – బిక్కిన విశ్వేశ్వరరావు
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా – అడబాల సత్యనారాయణ
తూర్పు గోదావరి జిల్లా – పిక్కి నాగేంద్ర
పశ్చిమ గోదావరి జిల్లా – ఐనంపూడి శ్రీదేవి
ఏలూరు జిల్లా – చౌటపల్లి విక్రమ్ కిశోర్
ఎన్టీఆర్ జిల్లా – అడ్డూరి శ్రీరామ్
గుంటూరు జిల్లా – చెరుకూరి తిరుపతిరావు
పల్నాడు జిల్లా – ఏలూరి వెంకట మారుతి శశి కుమార్
ఒంగోలు జిల్లా – సెగ్గం శ్రీనివాసులు
నెల్లూరు జిల్లా – పారెడ్డి వంశీధర్ రెడ్డి
తిరుపతి జిల్లా – సామంచి శ్రీనివాసరావు
అన్నమయ్య జిల్లా – వసంత సాయి లోకేశ్
చిత్తూరు జిల్లా – సూరపనేని జగదీశ్వర్ నాయుడు
కడప జిల్లా – జంగిటి వెంకట సుబ్బారెడ్డి
సత్యసాయి జిల్లా – గోరంట్ల మోహన్ శేఖర్
అనంతపూర్ జిల్లా – కొనకొండ్ల రాజేశ్
కర్నూలు జిల్లా – బాపురం రామకృష్ణ పరమహంస
నంద్యాల జిల్లా – అభిరుచి మధు

## డీఎంకే వచ్చిన తర్వాత  మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపులు పెరిగాయి: గౌతమి ప్రముఖ నటి

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :

- ఎవరు ఏ పార్టీలోనైనా చేరొచ్చన్న గౌతమి
- ప్రజలకు ఏం చేశారన్నదే ముఖ్యమని వ్యాఖ్య
- అన్నాడీఎంకే సంక్షేమ పథకాలను డీఎంకే తుంగలో తొక్కిందని ఆగ్రహం

తమిళనాడులో డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపులు పెరిగాయని ప్రముఖ నటి, అన్నాడీఎంకే విధాన ప్రచార ఉపకార్యదర్శి గౌతమి ఆరోపించారు. నటుడు సత్యరాజ్ కుమార్తె డీఎంకేలో చేరిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఎవరు ఏ పార్టీలోనైనా చేరొచ్చని, అయితే వారు ప్రజలకు ఏం చేస్తున్నారన్నదే ముఖ్యమని అన్నారు. డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నాడీఎంకే అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంజీఆర్ తీసుకొచ్చిన పౌష్టికాహార పథకం ప్రపంచ ప్రసిద్ధి చెందిందని గౌతమి పేర్కొన్నారు. జయలలిత తన హయాంలో తాళికి తంగం, ఉచిత ల్యాప్‌టాప్, ద్విచక్ర వాహనాలకు రాయితీ తదితర పథకాలు అమలు చేశారని తెలిపారు. పళనిస్వామి హయాంలోనూ పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.

ఎంజీఆర్ 108వ జయంతి సందర్భంగా చెన్నై ఉత్తర తూర్పు జిల్లా తరపున నిన్న సమావేశం, సంక్షేమ సహాయాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు



## బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై కేసు నమోదు

డైలీ రిపోర్ట్, మేడ్చల్ డెస్క్ :

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కు బిగ్ షాక్ తగిలింది. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై కేసు నమోదు ఐంది. గ్యార ఉపేందర్ ఇచ్చిన పిర్యాదు తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై కేసు నమోదు చేశారు పోచారం పోలీసులు. 126(2), 115(2), 352,351(2), r/w 189(2), r/w 191(2) BNS యాక్ట్ ప్రకారం బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై కేసులు అయ్యాయి.ఏకశిలా నగర్లో సెక్యూరిటీ డ్యూటీలో ఉండగా ఈటల రాజేందర్‌తో పాటు 30 మంది దాడి చేశారంటూ పిర్యాదు చేశారు. దింతో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై కేసు నమోదు చేశారు పోచారం పోలీసులు. అయితే బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై కేసు పెట్టడం పై జనాలు ఆగ్రహిస్తున్నారు. ప్రజల కోసం కొట్లాడిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై కేసు ఎందుకు పెట్టారని నిలదీస్తున్నారు.



## మేఘాతో 3 ఒప్పందాలు.. తెలంగాణలో రూ.11 వేల కోట్లు పెట్టుబడులు!



డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్ :

దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో మెఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ కృష్ణారెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.11 వేల కోట్లు పెట్టుబడులు తెలంగాణకు వస్తాయి. నిర్మాణ దశలో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు వస్తాయి.అటు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం జరిగింది. యూనిలీవర్ కంపెనీ గ్లోబల్ CEO తో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు సఫలం య్యాయి. తెలంగాణలో పెట్టుబడులకు సానుకూలత వ్యక్తం చేసింది ప్రముఖ వినియోగ వస్తువుల తయారీ బ్రాండ్ యూనిలీవర్.తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది యూనిలీవర్ సంస్థ. కామారెడ్డి జిల్లాలో తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను సైతం ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన సంస్థ కీలక ప్రకటన చేసింది.

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT
బుధవారం: 22-01-2025

## రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో టి యూ టి ఎఫ్ శంకర్ పల్లి మండల వాల్ మరియు టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ..

### ఏ సి ఎస్ డైరెక్టర్ శ్రీ కాడిగారి రాజశేఖర్రెడ్డి



**శంకర్పల్లి జనవరి 21:(డైలీ రిపోర్ట్):**

జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పి ఏ సి ఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, పి సి సి సభ్యులు శ్రీ షాబాద్ దర్శన్,పర్వేద కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్ నర్సింగ రావు జి ఎచ్ ఏం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రఘునందన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్ డి,మునీర్ పాషా శంకర్ పల్లి మండల విద్యావనరుల కార్యాలయం(ఆదర్శ పాఠశాల)లో టి యూ టి ఎఫ్ 2025 శంకర్ పల్లి మండల వాల్ మరియు టేబుల్ కేలండర్ ఆవిష్కరణ చేయటం జరిగింది. వారితో పాటు శంకర్ పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. అంజయ్య, వి. శ్రీనివాస చారి ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అయినది. తల్లి తండ్రులు తరువాత గురువు లదే ఉన్నత స్థానం. పాఠశాల సమయం 8 గంటలను విద్యార్థులకు కేటాయించి వారిని మేధావులుగా మార్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చెయ్యడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలమైందని తెలియచేశారు ,విద్యార్థులలో సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించి, పుస్తక పఠనం అలవాటు చేయించాలని, విద్యార్థులు పుస్తకాలపై ఆకర్షించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలలో పుస్తకాల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. తాను ఈ స్థాయికి రావడం లో గురువుల ప్రోత్సాహం మరియు వారి ఆదరణ ఏంతో కీలకమైనవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జనార్ధన్ రెడ్డి కాజమీయా, ఎంపీటీసీ రామిరెడ్డి, మహేందర్, రాజు గౌడ్,మహిపాల్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, అదే విధంగా టి యూ టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె నారాయణ, జిల్లా కన్వీనర్ ఏ సుదర్శన్, చేవెళ్ల మండల అధ్యక్షులు దయానందం, కొందుర్గు మండల ప్రధాన కార్యదర్శి, బి దేవేందర్ రెడ్డి, అధ్యక్షులు పి. నరేందర్ రెడ్డి,శంకర్పల్లి మండలం అధ్యక్షులు వి. శ్రీనివాస్ రాజు, ఆర్థిక కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కే రాజు, సహాధ్యక్షురాలు విజయ, జిల్లా కార్యదర్శులు ఎమ్.శంకరయ్య మొగులయ్య, మోహన్ రెడ్డి, రాము శర్మ, వరప్రసాద్, కొందుర్గు మండల ఆర్థిక కార్యదర్శి ఎస్ జగదీశ్వర్,శంకర్పల్లి మండలం సంయుక్త కార్యదర్శి లక్ష్మి కాంత్ రెడ్డి, మహిళా సంయుక్త కార్యదర్శి మధుర స్వప్న, కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, మహిళా ఉపాధ్యాయులు డి.కాంచన లక్ష్మి బి.కవిత, వై.పద్మ, పల్లవి, హేమలత, అనురాధ,కృష్ణవేణి, ధనలక్ష్మి, జ్యోతిర్మయి, భారతి,, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి,సి ఆర్ పి దస్తప్ప మొదలగు వారు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి : చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్



**చేవెళ్ల జనవరి 21:(డైలీ రిపోర్ట్):**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల పంపిణీ* పథకాల పై ఎంపిక కానీ అర్హులైన లబ్ధిదారులకు ఆయా గ్రామాల లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , అధ్యక్షులు , కార్యకర్తలు లబ్ధిదారుల అందరి అప్లికేషన్ ( వినతి పత్రం) లు ఆయా గ్రామ సంబంధిత అధికారుల సమక్షంలో అందజేయాలని వారికి ఈ పథకాలు అందే విధంగా మండల పార్టీ అధ్యక్షులు , ముఖ్య నాయకులు చొరవ తీసుకుని ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు: శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్




**శంకర్పల్లి జనవరి 21:(డైలీ రిపోర్ట్):**

అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని రెండవ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్, కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ వార్డులో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభకు కౌన్సిలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజాపాలన వార్డు సభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణజరిపి వారిని ఎంపిక చేస్తారని స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల తమ పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం. రూ.500 లకే వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీరూ. 10 లక్షలకు పెంపు, ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేశామన్నారు.ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుంచి అందిస్తామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవినీతికి, అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, మహేందర్, హరీశ్వర్ రెడ్డి, జోష్ణ, వినోద్, సాయి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మీనపల్లి గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నవాబ్ పేట 21:(డైలీ రిపోర్ట్):**

ఎన్నో సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరేసుకున్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం మీనపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి, తదనంతరం వారి వారి వృత్తి ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఆనందంగా గడిపారు. ఎన్నో సంవత్సరాల తరువాత ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారన్నారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ19 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు పంతులు బ్రహ్మానందం రెడ్డి, మల్లేశం,
సుకన్య, మహేశ్వరి, భాగ్యమ్మ, రేణుక, ఉషశ్రీ, రాణి, స్వర్ణలత, సక్కుబాయి, ప్రవళిక, సంగమేశ్వర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, హైమద్, అర్జున్, గణేష్ పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ DAILY REPORT
బుధవారం: 22-01-2025

## పేదలకి చట్ట పరిధిలో ఉన్న హక్కులను పరిరక్షించండితెలంగాణ సహకార యూనియన్ ఎం డి అన్నపూర్ణను కలిసిన తెలంగాణ సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ అన్నపూర్ణను హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా



వరంగల్,డైలీ రిపోర్ట్, జనవరి 21:

హైదరాబాద్ లోని తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ కార్యాలయములో తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ ఎం డి అన్నపూర్ణను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరము వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరి అందించారు ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ సహకార సొసైటీ సభ్యులకు సహకార విద్య అందిస్తూ సహకార సొసైటీల అభ్యున్నతికి తోడ్పాటు అందిచగలన్నారు ఈ కార్యక్రమములో సహకార శిక్షణ కేంద్రము ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకన్న మరియు సహకార ఉద్యోగులు పాల్గొన్నారు

## అవినీతికి పాల్పడిన కొండకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

## గ్రామ సభలో అధికారులకు వింత అనుభవం

శంకర్పల్లి జనవరి 21 :(డైలీ రిపోర్ట్):

శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామ సభలో మంగళవారం అధికారులకు వింత అనుభవం ఎదురైంది. ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రత్యేక అధికారుల సమక్షంలో నిర్వహించిన గ్రామ సభలో భూ ఆక్రమణ పై ప్రజలు అధికారులను నిలదీశారు. కొండకల్ గ్రామంలో గత వందేళ్లుగా 360, 361, 362 నుంచి 400 సర్వే నంబర్ మధ్యలో ఉన్న భూములను సాగు చేసుకుంటున్నామని వాటిని ఆక్రమించుకుంటే అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శి ఎల్లయ్య కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి తమకు సాగు భూములు లేకుండా చేశారని గ్రామస్తులు ఆరోపించారు. సీలింగ్, అసైండ్ భూములు, చెరువులను సైతం ఆక్రమించుకుని తమ జీవనధారాన్ని నాశనం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూముల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన సందర్భంలో ఉన్నతాధికారులకు, గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. తమకు ఇబ్బంది కలిగేలా భూములను ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించినా.. స్పందించని అధికారులు, గ్రామ కార్యదర్శి పై తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ సభలో గ్రామస్తులు పట్టుబట్టారు. గ్రామ కార్యదర్శి ఎల్లయ్య పై, రెవిన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సమిష్టిగా గ్రామ సభ జరగకుండా అడ్డుకున్నారు. కొద్దిసేపు గ్రామ సభలో గందరగోళం ఏర్పడింది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో మిర్జాగూడ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

## నిందితుడికి జీవిత ఖైదు విధించిన రంగారెడ్డి జిల్లా పిడిజే కోర్ట్ న్యాయమూర్తి శశిధర్ రెడ్డి



శంకర్పల్లి జనవరి 21 :(డైలీ రిపోర్ట్):

శంకర్పల్లి మండలం మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇందిరారెడ్డి నగర్ కాలనీ ఫేజ్-2 లో జరిగిన హత్య కేసులో నిందితుడు జల్పెట్ మాణిక్యానికి జీవిత ఖైదు మరియు రూ. 500 జరిమానా విధించారు. ఈ తీర్పు రంగారెడ్డి జిల్లా PDJ కోర్టు న్యాయమూర్తి ఎస్. శశిధర్ రెడ్డి ఇచ్చారు.2024 మే 5-6 నాడి అర్ధరాత్రి 12:30 గంటలకు జల్పెట్ మాణిక్యం (48) తన భార్య జల్పెట్ యాదమ్మ (45) పై అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు అనుమానించి ఆమెను నిద్రిస్తున్న సమయంలో రాయితో తలపై కొట్టి హత్య చేశాడు.ఈ ఘటన తర్వాత మోకిలా పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు కాగా, ఇన్స్పెక్టర్ బి. వీరబాబు నిందితుని 06.05.2024 నాడు అరెస్టు చేశారు.ఈ కేసులో ప్రభుత్వ అభియోజకులు శోభారాణి, వి. వెంకటేశ్వర్లు, మరియు CDO కె. సర్దార్ నాయిక్ కీలక పాత్ర పోషించారు.

# గందరగోళంగా మారిన గ్రామసభలు

## -అధికారులపై ఆగ్రహ వ్యక్తం చేసిన ప్రజలు.



అనంతగిరి,జనవరి21,(డైలీ రిపోర్ట్):

మండల పరిధిలోని పలు గ్రామాల్లో అధికారులు మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలు రసాభాసగా మారాయి.ఈ సందర్భంగా గ్రామసభలో గతంలో సంక్షేమ పథకాలకు అప్లై చేసుకున్న లబ్దిదారుల లిస్ట్ ను అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు.దీంతో గ్రామస్తులు తమ పేర్లు రాలేదని అనర్హుల పేర్లు వచ్చాయని, భూస్వాములకే, ధనవంతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి పేర్లు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొన్నది.దీంతో అధికారులు అర్హులు ఎవరైనా ఉంటే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఆ గ్రామ నాయకులు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు.అయినా వినకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు గ్రామస్తులకు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు.ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, తహశిల్దార్ హిమబిందు,ఎంపీడీవో షేక్ సుష్మా,ఏవో సతీష్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT
బుధవారం 22-01-2025

# టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కొత్తగూడ న్యూస్ , డైలీ రిపోర్ట్

కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక వీరిని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి పిలుపులో భాగంగా పొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేగల భద్రయ్య నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరికి కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సారన్న మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు రైతులకు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు నిస్వార్థంగా నిరుపేదలకు అందుతున్నాయి అందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో క్లీన్ షిప్ చేసి భారీ విజయాన్ని గాంధీభవన్ కు కానుకగా ఇస్తామని సారన్న తెలిపారు ఈ కార్యక్రమంలో... బానోతు రూప్సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి , బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,
కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ,
కే దాసు ప్రసాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు
బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు, చొప్పరి కుమార్ ,ఈసం స్వామి రాంపూర్ మాజీ సర్పంచ్ నునవత్ ఈరియా నాయక్, తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ నీ కలిసి వినతిపత్రం అందజేసిన రవికుమార్ యాదవ్



శంకర్పల్లి జనవరి 19:(డైలీ రిపోర్ట్):

నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంఛార్జి రవికుమార్ యాదవ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు అన్ని డివిజన్లలో చాల వరకు రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , అలాగే ఆఫీసులు అన్ని తెరుచుకున్నాయని ట్రాఫిక్ సమస్యలు కూడా పెరిగాయని , ఇళ్లకు ,ఆఫీసులకు చేరుకోవడానికి గంటల తరబడి సమయం పడుతూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు,వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది ఇదే విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చారని కావున తక్షణమే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం అన్న క్యాంటీన్లో అన్నదానం



డైలీ రిపోర్ట్ :నందిగామ

అన్నా క్యాంటీన్ లో అన్నదానం చేసిన కుమారులు తన తండ్రి జ్ఞాపకార్ధం కుమారులు నందిగామ లోని అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదానం చేసి తమ వితరణ చాటుకున్నారు. చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామానికి చెందిన నల్లాని మురహరివర ప్రసాదు జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకట కృష్ణ ,రాధాకృష్ణ లు మంగళవారం ఉదయం టిఫెన్ మధ్యాహ్నం సాయంత్రం
భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు తో పాటు బంధువులు పాల్గొని అన్నదానం చేశారు. భోజనాలు

Printed And Published By Bakka Ravinder, on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state, Editor. B. shirisha print code TELTEL.2019/082422, Cell 8501919707